


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


బాల్య వివాహాలు చట్టరీత్య నేరం




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 198 పేజీలు - 08 వెల - 05/-

బుధవారం 15-07-2026


# సుపరిపాలన పై సీఎం కీలక సూచనలు




- మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సమావేశం
- సమస్య రాకముందే పసిగట్టాలి.. అదే సమర్థత అన్న చంద్రబాబు
- అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లాలి.. నాలుగు గోడలకే పరిమితం కావొద్దని సూచన
- ఇకపై నెలవారీ ఆర్థిక నివేదికల (వీజు=) ఆధారంగా సమీక్ష ఉంటుందని స్పష్టీకరణ

"సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించేవాడు మంచి అధికారి అయితే, అసలు సమస్యే తలెత్తకుండా ముందుచూపుతో పనిచేసేవాడు అద్భుతమైన అధికారి. ఆ కోణంలో అధికారులు పనిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియాలంటే అధికారులు నాలుగు గోడలు దాటి ప్రజల్లోకి వెళ్లాల్సిందేనని, వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లగలమని హితవు పలికారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం మాట్లాడారు.

**డేటా ఆధారిత పాలన.. నెలవారీ నివేదికలతో సమీక్ష**

డేటా డ్రివెన్ గవర్నెన్స్‌తో రియల్ టైమ్ ఫలితాలు సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికోసం దేశంలోనే మొదటిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికల (మంత్లీ ఎకనామిక్ రిపోర్ట్స్ - వీజు=) ద్వారా రాష్ట్ర ప్రగతిని సమీక్షించుకునే విధానానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. "ఇకపై ప్రతీ నెలా ఆర్థిక నివేదికలు విడుదల చేస్తాం. వాటి ఆధారంగా ప్రభుత్వ శాఖల పనితీరు, రెవెన్యూ రాబడులు, అధికారుల నైపుణ్యాలను అంచనా వేసుకుని ముందుకు వెళ్తాం. ప్రతీ నెలా కార్యదర్శులు, హెచ్‌వోడీలతో సమావేశమై పురోగతిని సమీక్షించుకుందాం," అని తెలిపారు.

మిగతాది 2లో

**ఏపీ పాలనలో వినూత్న ప్రయోగం..**

- దేశంలోనే తొలిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికలతో ఏపీలో పాలన
- డేటా ఆధారిత పాలనలో భాగంగా ప్రభుత్వం వినూత్న ప్రయత్నం
- వివిధ రంగాల ప్రగతిని రియల్ టైమ్‌లో పర్యవేక్షించేందుకు కొత్త విధానం

మిగతాది 2లో

# రూ.376 కోట్ల విద్యుత్ ప్రాజెక్టులకు శ్రీకారం



- ఇందిరమ్మ పాలనలో సంక్షేమం, అభివృద్ధి
- గృహజ్యోతితో అర్హులందరికీ ఉచిత విద్యుత్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- గద్వాల జిల్లాలో రూ.376.25 కోట్ల విలువైన
- విద్యుత్ ఉప కేంద్రాలు ప్రారంభం

జోగులాంబ గద్వాల :- పాలమూరు జిల్లాలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి వ్యవసాయానికి సాగునీరు అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం శాంతినగర్ లో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్ లో వచ్చిన డిప్యూటీ సీఎంకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు ఇతర జిల్లా అధికారులు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో అలంపూర్ నియోజకవర్గంలోని జులేకల్ కు చేరుకున్న భట్టి జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కేవీ ఉపకేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక,

మిగతాది 2లో

# సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచిన నేత



- కాపు ఉద్యమ నేత ముద్రగడ ఇకలేరు
- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స
- కాపు ఉద్యమ నేతగా రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నేత, కాపు ఉద్యమ సారథి ముద్రగడ పద్మనాభం (73) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్వాసకోశ సంబంధిత

# ఎస్ఐఆర్ గడువు పొడిగించాలి

: ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

- హైదరాబాద్‌లో 21 శాతం ఓటరు సవరణ మాత్రమే పూర్తయిందన్న పొన్నం
- ఇంకా 10 రోజుల గడువు మాత్రమే ఉందన్న మంత్రి
- ప్రక్రియ పూర్తి కావడానికి ఈ గడువు సరిపోదని వెల్లడి



తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) గడువును పొడిగించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రతినిధుల బృందం విజ్ఞప్తి చేసింది. ఓటరు నమోదు ప్రక్రియకు మరింత సమయం కావాలని కోరారు. హైదరాబాద్‌లో ఓటరు సవరణ ప్రక్రియ నత్తనడకన సాగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కేవలం 21 శాతం ఓటరు సవరణ మాత్రమే పూర్తయిందని, ఇంకా 10 రోజుల గడువు మాత్రమే ఉందని చెప్పారు. మొత్తం ప్రక్రియను పూర్తి చేయడానికి ఈ సమయం సరిపోదని... ఎస్ఐఆర్ గడువు పొడిగించాలని డిమాండ్ చేశారు. 4,500 పోలింగ్ స్టేషన్లలో ప్రక్రియ నత్తనడకన సాగుతోందని మంత్రి వెల్లడించారు.

మిగతాది 2లో



# వరంగల్

## ఎయిర్‌పోర్ట్ పై ఎదురుచూపులకు తెర..

- మామునూరు ఎయిర్‌పోర్టు పనులకు త్వరలో టెండర్లు పిలుస్తామన్న కేంద్ర మంత్రి
- 2028 జూన్ 2 నాటికి పూర్తి చేస్తామని రామ్మోహన్ నాయుడి హామీ
- 253 ఎకరాలు ఇచ్చిన రాష్ట్రానికి కేంద్రం ప్రశంస
- ఆదిలాబాద్‌లో 1,500 ఎకరాల భూసేకరణ

# ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ



- ఉక్రెయిన్‌పై అణుదాడిని ప్రధాని మోదీ నివారించారన్న పోలండ్ మంత్రి
- రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాలే ఇందుకు కారణమని వ్యాఖ్య
- మోదీ చెప్పే మాటలను పుతిన్ శ్రద్ధగా వింటారని వ్యాఖ్య
- 2022 చివర్లో అణుయుద్ధ భయాలు పెరిగిన వేళ ఈ పరిణామం

ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో అణ్వస్త్రాల ప్రయోగం జరగకుండా నివారించడంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక పాత్ర పోషించారని పోలండ్ డిప్యూటీ విదేశాంగ మంత్రి వ్లాడిస్లావ్ టియోఫిల్ బార్టోస్జెస్కీ ప్రశంసించారు. 2022 చివరి నాటికి ఉక్రెయిన్‌పై అణుదాడికి రష్యా సిద్ధమవుతోందన్న ఆందోళనలు వ్యక్తమైన తరుణంలో, ప్రధాని మోదీ జోక్యం చేసుకుని

# హైదరాబాద్‌లో బ్రిక్స్ సదస్సు..

## ఉద్యోగ భద్రతపై మంత్రి వివేక్ కీలక వ్యాఖ్యలు




- హైదరాబాద్‌లో ప్రారంభమైన 15వ బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరమ్ సదస్సు
- ఉద్యోగ భద్రత ఉంటేనే ఉత్పాదకత పెరుగుతుందన్న మంత్రి వివేక్
- పదేళ్లలో 17 కోట్ల ఉద్యోగాలు సృష్టించామని తెలిపిన కేంద్ర మంత్రి మాండవీయ
- భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సమావేశాలు

మిగతాది 2లో

# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం... పెద్దపల్లి మున్సిపల్ ఏఈ ఇంట్లో నోట్ల కట్టలు!

పెద్దపల్లి మున్సిపల్ ఏఈ కల్లేపల్లి సతీశ్ కుమార్ అరెస్ట్



# ఫిఫా మ్యాచ్‌లకు హోటళ్ల సమయం పొడిగింపు




- తెల్లవారుజామున 3:30 గంటల వరకు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వ అనుమతి
- జులై 14, 15, 19 తేదీలకు మాత్రమే ఈ వెసులుబాటు వర్తింపు
- అభిమానుల సౌకర్యార్థం, ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఈ నిర్ణయం
- నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి శివకుమార్ ప్రకటన

ఫిఫా ప్రపంచకప్ 2026 పోటీల నేపథ్యంలో ఫుట్‌బాల్ అభిమానులకు కర్ణాటక ప్రభుత్వం తీపి కబురు అందించింది. సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను పురస్కరించుకుని బెంగళూరు నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లను తెల్లవారుజామున 3:30 గంటల వరకు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ వెసులుబాటుతో అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగే మ్యాచ్‌లను క్రీడాభిమానులు ప్రత్యేక స్క్రీనింగ్‌ల ద్వారా వీక్షించే అవకాశం లభించింది.

మిగతాది 2లో

# హైదరాబాద్‌లో బ్రిక్స్ సదస్సు.. ఉద్యోగ భద్రతపై మంత్రి వివేక్ కీలక వ్యాఖ్యలు

కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించినప్పుడే వారి నుంచి మెరుగైన ఉత్పాదకతను సాధించగలమని తెలంగాణ కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్




వెంకటస్వామి పేర్కొన్నారు. బ్రిక్స్ దేశాలు సామాజిక భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని, కార్మిక హక్కులను పరిరక్షించడంతో పాటు నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు మంగళవారం హైదరాబాద్‌లోని మారియట్ హోటల్‌లో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) ఆధ్వర్యంలో ప్రారంభమైన 15వ బ్రిక్స్ ట్రేడ్ యూనియన్ ఫోరమ్ సమ్మిట్ - 2026 ప్రారంభోత్సవంలో మంత్రి వివేక్ ప్రసంగించారు. జులై 14 నుంచి 16 వరకు మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సుకు బ్రెజిల్, రష్యా, చైనా, దక్షిణాఫ్రికా సహా 14 దేశాల నుంచి దాదాపు 110 మంది ప్రతినిధులు హాజరయ్యారు. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఈ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక భద్రత, నైపుణ్యాభివృద్ధి, కృత్రిమ మేధ (ఏఐ) వంటి రంగాల్లో బ్రిక్స్ దేశాల మధ్య పరస్పర సహకారానికి అపార అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గత పదేళ్ల కాలంలో భారత్‌లో సుమారు 17 కోట్ల ఉద్యోగాలను సృష్టించామని, 2017లో 6 శాతంగా ఉన్న నిరుద్యోగిత రేటు 2025 నాటికి 3.1 శాతానికి తగ్గిందని వెల్లడించారు. ఇదే సమయంలో మహిళ ఉపాధి రేటు 22 శాతం నుంచి 38.8 శాతానికి వృద్ధి చెందిందని వివరించారు. రాబోయే రెండేళ్లలో వ్యవస్థీకృత రంగంలో 3.5 కోట్ల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రవేశపెట్టినట్లు మాండవీయ తెలిపారు. మరోవైపు, తెలంగాణలో యువతకు ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేశామని మంత్రి వివేక్ వెల్లడించారు. టామ్‌కామ్ ద్వారా జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో నైపుణ్యంతో కూడిన ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని ఆయన వివరించారు.

# సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

సంబంధిత సమస్యలతో ఆయన కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణవార్తతో ఏపీ రాజకీయ వర్గాల్లో, ఆయన అనుచరుల్లో తీవ్ర విషాదం నెలకొంది. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో 1953, జనవరి 22న జన్మించిన ముద్రగడ పద్మనాభం, కాపు సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం సాగించిన ఉద్యమాలతో రాష్ట్రవ్యాప్తంగా బలమైన నేతగా గుర్తింపు పొందారు. తన రాజకీయ జీవితంలో అనేక పార్టీలలో పనిచేసిన ఆయన, ఇటీవలి కాలంలో వైసీపీలో చేరి, ఆ పార్టీలోనే కొనసాగారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ముద్రగడ, 1977లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1978లో జనతా పార్టీ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో ప్రత్తిపాడు నుంచి గెలిచారు. అనంతరం 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి 1983, 1985, 1989 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత టీడీపీతో విభేదించి ప్రజా రక్షణ సమితి, తెలుగునాడు పేర్లతో సొంత పార్టీలు స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా కూడా విజయం సాధించారు.

రాజకీయ నాయకుడిగా కంటే కాపు ఉద్యమ నేతగా ముద్రగడ పద్మనాభం రాష్ట్రవ్యాప్తంగా సుపరిచితులు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆయన అనేక పోరాటాలు, దీక్షలు చేపట్టారు. ముఖ్యంగా, 2016లో తునిలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన 'కాపు ఐక్య గర్జన' సభ, తదనంతర పరిణామాలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించాయి. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన రాజకీయ వైఖరి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఓడిస్తానని సవాల్ విసిరారు. ఆ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఘన విజయం సాధించడంతో, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ముద్రగడ తన పేరును 'ముద్రగడ పద్మనాభరెడ్డి'గా గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా మార్చుకున్నారు. గత ఏడాది కాలంగా వయసు రీత్యా పలు ఆరోగ్య సమస్యలతో ఆయన తరచూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ముద్రగడకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

# రూ.376 కోట్ల విద్యుత్ ప్రాజెక్టులకు శ్రీకారం

వాకిటి శ్రీహరితో కలిసి ప్రారంభించారు.అనంతరం మల్దకల్ మండలం కుర్తిరావులచెరువు గ్రామానికి మంత్రులు చేరుకున్నారు. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో మంత్రులను సన్మానించారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గంలో కుర్తిరావులచెరువుతోపాటు ఆరగిద్ద, తుమ్మలచెరువు, సోంపురం, పరుమాల, తురుకోనిపల్లి, పెద్దపాడు, ఉలిగేపల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలను మంత్రులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. గట్టు మండలం రాయపురం వద్ద రూ.48 కోట్ల నిధులతో 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రం, గద్వాల మండలం గోనుపాడు గ్రామం వద్ద రూ.3.05 కోట్ల నిధులతో జిల్లా స్టోర్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సీఎం రేవత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్‌నగర్ లో వలసలను సంపూర్ణంగా రూపుమాపి అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేశామన్నారు. అధికారంలోకి రాగానే గృహజ్యోతి పథకంలో అర్హులైన ప్రతి ఇంటికీ నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఏడాదికి రూ. 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందజేస్తున్నా మన్నారు. రాబోయే ఐదేండ్లలో రూ. లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు అందించడమే ధ్యేయంగా ముందు కెళ్తున్నామన్నారు. ఇటీవల రైతుల ఖాతాల్లో రూ. 9,000 కోట్ల రైతు భరోసా నిధులు జమ చేశామని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ఉచిత బీమాను వర్తింప చేస్తున్నామన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం, వడ్లకు రూ. 500 బోనస్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో రూ.10 లక్షల వైద్య సేవలు వంటి పథకాలు ప్రజాపాలనలోనే సాధ్యమన్నారు. ఎంపీ మల్లు రవి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులతో కలిసి కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ చైర్మెన్ గట్టు తిమ్మప్ప, గొర్రెలు, మేకల అభివద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ సరిత, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మెన్ హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఇన్‌చార్జి ఎస్ఈ నాగరాజు, డీఈ రవి ప్రసాద్ పాల్గొన్నారు.

?కాంగ్రెస్ గ్రూపుల మధ్య తోపులాట భట్టి విక్రమార్క పర్యటనకు ముందు ఉద్రిక్తత మల్దకల్: మండలం కుర్తిరావులచెరువు గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా కాంగ్రెస్‌కు చెందిన రెండు గ్రూపుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. మంత్రి రాకముందు ఫ్లెక్సీల గొడవ షురూ కావడంతో వాదోపవాదాలు పెరిగి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీనితో పోలీసులు జోక్యం చేసుకుని సర్దిచెప్పి కార్యకర్తల గొడవ సద్దుమణిగేలా చేశారు.

# సుపరిపాలనపై సీఎం కీలక సూచనలు

గత ఐదేళ్ల (2019-24) పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని, విధ్వంసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. "గత రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కోసం సమిష్టిగా పనిచేసి, క్షేత్రస్థాయిలో కొంతవరకు మార్పు తేగలిగాం. గత పాలనలో పారిశ్రామికవేత్తలకు ఏపీపై నమ్మకం పోయింది. మేం వచ్చాక పరిస్థితి మార్చి, దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ ఇప్పుడు పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం" అని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను రూపొందించామని, తలసరి ఆదాయం, జీఎస్డీపీ వృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్నామని వివరించారు.

### అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని శాఖల పనితీరు సరిగా లేకపోవడంతో, ముఖ్యంగా రెవెన్యూ శాఖలో భూ వివాదాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయని పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ (గ్రా+=ూ)లో 'జీరో పెండెన్సీ' లక్ష్యంగా పెట్టుకోవాలని అన్ని శాఖలకు సూచించారు. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు వంటి ప్రాంతాల్లో భూ సమస్యలను పరిష్కరించామని, రీసర్వే ద్వారా ప్రతి నెలా 9వ తేదీన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు.

### ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై స్పష్టత

రాష్ట్రంలోని జలవనరుల ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో దృష్టి సారించిందని సీఎం తెలిపారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. ఆగస్టు 14న పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను విడుదల చేస్తామని, సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ఎల్‌నినో ప్రభావంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

# ఏపీ పాలనలో వినూత్న ప్రయోగం.. నెలవారీ నివేదికలతో పర్యవేక్షణ

ఆంధ్రప్రదేశ్ పాలనలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నామని, డేటా ఆధారిత పాలన (డేటా డ్రివెన్



గవర్నెన్స్) దిశగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికల (మంత్లీ ఎకనామిక్ రిపోర్ట్స్) ఆధారంగా ప్రభుత్వ పాలనను ముందుకు తీసుకెళ్లనున్నట్లు ఆయన ప్రకటించారు. అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌వోడీలతో జరిగిన సమావేశంలో ఆయన ఈ కీలక విషయాలను వెల్లడించారు. ఈ సరికొత్త విధానం ద్వారా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ (కేపీఐ) బేస్ట్ గవర్నెన్స్ ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేస్తామని పయ్యావుల వివరించారు. దీనివల్ల రాష్ట్రంలోని వివిధ రంగాల్లో నమోదయ్యే వృద్ధి రేటును, ప్రగతిని ఎప్పటికప్పుడు రియల్ టైమ్‌లో గమనించేందుకు వీలుంటుందని చెప్పారు. ఈ విధానం వల్ల ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే గుర్తించి, మనల్ని మనం సరిదిద్దుకుని ముందుకు సాగేందుకు ఆస్కారం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను సాకారం చేసుకునేందుకు ఈ నెలవారీ ఆర్థిక నివేదికలు ఎంతగానో ఉపకరిస్తాయని మంత్రి పయ్యావుల కేశవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఈ ప్రయత్నం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఒప్పించగలిగారని ఆయన వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ప్రధాని మోదీ అంతర్జాతీయ స్థాయిలో విశేష గౌరవం పొందిన గొప్ప రాజనీతిజ్ఞుడు. భారత్‌కు రష్యాతో చారిత్రక, సుదీర్ఘ సంబంధాలు ఉన్నాయి. అందుకే మోదీ మాటలను పుతిన్ అత్యంత శ్రద్ధతో వింటారు" అని పేర్కొన్నారు. రష్యాపై ప్రభావం చూపగలిగే అతికొద్ది మంది ప్రపంచ నేతల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు మోదీ కూడా ఒకరని బార్టోస్జెస్కీ వివరించారు. 2022 ద్వితీయార్థంలో ఉక్రెయిన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చినప్పుడు, రష్యా అణ్వస్త్రాలను ప్రయోగించవచ్చన్న భయాందోళనలు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్నాయి. అయితే అప్పట్లో పెను ప్రమాదం తప్పడం వెనుక మోదీ దౌత్యం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మొదట్లో రష్యా నుంచి భారత్ రాయితీపై చమురు కొనుగోలు చేయడాన్ని పోలండ్ విమర్శించినప్పటికీ, ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయని, ఒకరి ఆర్థిక, వ్యూహాత్మక అవసరాలను మరొకరు గౌరవిస్తున్నామని ఆయన తెలిపారు. ఉక్రెయిన్ సంక్షోభం విషయంలో భారత్ మొదటి నుంచి తటస్థ వైఖరిని అనుసరిస్తోంది. కేవలం దౌత్యపరమైన చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించుకోవాలని సూచిస్తోంది. అటు రష్యాతో ఆర్థిక సంబంధాలను కొనసాగిస్తూనే, ఇటు శాంతి స్థాపన కోసం పిలుపునిస్తోంది. ఈ క్రమంలో, ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తున్న నాటో సభ్యదేశం పోలండ్ నుంచి మోదీ పాత్రపై ఈ స్థాయిలో ప్రశంసలు రావడం అంతర్జాతీయంగా భారత్ దౌత్య ప్రాముఖ్యతను చాటుతోంది.

# వరంగల్ ఎయిర్‌పోర్ట్‌పై ఎదురుచూపులకు తెర..

వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. మరో మూడు, నాలుగు వారాల్లో టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తామని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. 2028 జూన్ 2 నాటికి ఎయిర్‌పోర్ట్‌ను పూర్తి చేస్తామని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైన సందర్భంగా ఈ హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్రంలోని విమానాశ్రయాల అభివృద్ధిపై విస్తృతంగా చర్చించినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో 253 ఎకరాల భూమిని ఎయిర్‌పోర్ట్ అథారిటీకి అప్పగించిందని చెప్పారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో పనులు వేగంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. తన హయాంలో తెలంగాణకు ఎయిర్‌పోర్టులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధిపైనా కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాజెక్టు కోసం 1,500 ఎకరాల భూమిని సేకరిస్తున్నట్లు వెల్లడించారు. రక్షణ శాఖకు కూడా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అవసరమని తెలిపారు. దేశవ్యాప్తంగా మరో 100 కొత్త విమానాశ్రయాలను నిర్మించే లక్ష్యంతో కేంద్రం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడి సహకారం మరువలేనిదని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్యంలో తెలంగాణ కూడా భాగస్వామి కావాలని కోరుకుంటోందని తెలిపారు. దేశ జీడీపీలో తెలంగాణ ఐదు శాతం వాటా అందిస్తోందని పేర్కొన్నారు.

## ఏసీబీ వలలో అవినీతి తిమింగలం...

# పెద్దపల్లి మున్సిపల్ ఏఈ ఇంట్లో నోట్ల కట్టలు!

పెద్దపల్లి జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మంగళవారం జరిపిన దాడిలో ఓ అవినీతి అధికారి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా (ఏఈ) పనిచేస్తున్న కల్లేపల్లి సతీశ్ కుమార్, ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని తెనుగువాడ, కునారం రోడ్డులో ఉన్న హిందూ శ్మశాన వాటికల అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్‌కు రావాల్సిన రూ.12.28 లక్షల తుది బిల్లును ప్రాసెస్ చేసి, మంజూరు కోసం పంపడానికి సతీశ్ కుమార్ ఈ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. బాధితుడి నుంచి అందిన ఫిర్యాదు మేరకు, కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు పక్కా ప్రణాళికతో సతీశ్ కుమార్ నివాసంలో అతడు లంచం స్వీకరిస్తుండగా పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న సమయంలో పట్టుకున్న అనంతరం, ఏసీబీ అధికారులు సతీశ్ కుమార్ ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని రూ.32,31,900 నగదు లభించడంతో అధికారులు సైతం విస్మయానికి గురయ్యారు. లంచం సొమ్ముతో పాటు ఈ నగదును కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు సతీశ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నామని, కరీంనగర్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తామని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, టోల్ ఫ్రీ నంబర్ 1064 ద్వారా తమకు సమాచారం ఇవ్వాలని ఏసీబీ ప్రజలను కోరింది. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేసింది.

# ఎస్ఐఆర్ గడువు పొడిగించాలి



4,500 పోలింగ్ స్టేషన్లలో ప్రక్రియ నత్తనడకన సాగుతోందని మంత్రి వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులు (దీూూ) ఇళ్లకు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలు సరిగా ఇవ్వడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీ క్యాడర్ చురుకుగా పని చేయాలని సూచించారు. ఓటు లేకపోతే ప్రభుత్వ పథకాలు రావనే ప్రచారం జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భేటీలో కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ గడువు పొడిగింపుపై ఈసీ నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది ఉత్కంఠగా మారింది.

## ఫిఫా మ్యాచ్‌లకు హోటళ్ల సమయం పొడిగింపు

నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (చీ=ూ×) చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మంగళవారం వెల్లడించారు. జులై 14, 15, 19 తేదీల్లో ఈ ప్రత్యేక మినహాయింపు అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వివిధ దేశాల మధ్య ఉన్న సమయ వ్యత్యాసం కారణంగా, ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటిన తర్వాతే ప్రసారం కానున్నాయి. ఈ సందర్భంగా



ముఖ్యమంత్రి డీకే శివకుమార్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "ఫుట్‌బాల్ క్రీడ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తుంది. అభిమానుల అభ్యర్థన మేరకు బెంగళూరులో ఆహార సేవల సమయాన్ని అర్ధరాత్రి 1 గంట నుంచి 3:30 గంటల వరకు పొడిగిస్తున్నాం. ప్రజా భద్రత, శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు. కర్ణాటక పోలీస్ చట్టం నిబంధనల ప్రకారం ఇందుకు సంబంధించి తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలని బెంగళూరు పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వ నిర్ణయం ఫుట్‌బాల్ అభిమానులతో పాటు ఆతిథ్య సేవల రంగానికి కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

# ఏఎస్పీ ని కలిసిన మహానంది ఎస్సై



మహానంది, పల్లె వెలుగు నంద్యాల జిల్లా నూతన ఏఎస్పీగా సుస్మిత బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం మహానంది ఎస్సై ఎన్.రామ్మోహన్ రెడ్డి ఏఎస్పి కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా ఏఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. ఏఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రజలకు ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు

మహానంది,పల్లె వెలుగు ప్రజలకు వారి ఇంటి వద్దకే ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు





వైద్య అధికారి డాక్టర్ కమలాకర్ పేర్కొన్నారు. మంగళవారం మహానంది మండలం బసాపురం గ్రామంలోరెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం 'మీ ఇంటికి- మీ డాక్టర్" కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రజలకి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ..ఇంటింటికీ వైద్య సేవలందించేందుకు రెడ్‌క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసిన మొబైల్ మెడికల్ యూనిట్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కమలాకర్ నాయుడు, మదన శేఖర్, సిబ్బంది పావని, సుజీతా, సుధాకర్ పాల్గొన్నారు.

# వైసిపి సీనియర్ నాయకుడు బొర్రా అప్పిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామం రైతు నాయకుడు బొర్రా అప్పిరెడ్డి గత మూడు రోజుల క్రితం స్వర్గస్తులైనారు. వారి కుటుంబ సభ్యులను నేడు మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పరామర్శించారు .



పాండురంగాపురంలో ఎంతోమంది రైతులకు ఆదర్శంగా నిలిచిన బొర్రా అప్పి రెడ్డి మరణించడం బాధాకరమైన విషయమని ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు.. వారి వెంట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, నంద్యాల మండలం వైసిపి అధ్యక్షుడు బసవేశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు మధుసూదన్ రెడ్డి, కొండ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# రైతు పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించాలి -- సీఐటీయూ వినతి

**పంట బీమా గడువును పొడిగించాలని తహసీల్దార్‌కు వినతిపత్రం**



హోళగుంద పల్లె వెలుగు జులై :14 ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఊరటనిచ్చేలా పంట బీమా ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని సీఐటీయూ హొళగుంద మండల కార్యదర్శి సి. నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ లక్ష్మీరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, ప్రస్తుతం రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పంట బీమా కోసం రైతుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా ఉచితంగా పంట బీమా అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా పత్తి వంటి పంటలకు బీమా ప్రీమియంగా సుమారు రూ.2,000 వరకు రైతులు చెల్లించాల్సి రావడం భారంగా మారిందన్నారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు డ్రాప్ ఇన్సూరెన్స్ పేరుతో వసూలు చేస్తున్న బీమా ప్రీమియాన్ని కూడా ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ప్రభుత్వం రైతుల తరపున పంట బీమా ప్రీమియాన్ని చెల్లించేదని గుర్తు చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం

**- మార్నింగ్ వాక్‌కు వెళ్తుండగా ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం**
**- బళ్ళారి చౌరస్తా జాతీయ రహదారిపై విషాదం**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జాతీయ రహదారి 44 పై మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ హెడ్ కానిస్టేబుల్ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. పోలీసుల కథనం ప్రకారం... 2వ బెటాలియన్ ఏపీఎస్‌పీకి చెందిన ఎస్‌డీఆర్‌ఎఫ్ (రాణ=ఖీ) హెడ్ కానిస్టేబుల్ వరప్రసాద్ రెడ్డి (43) ఈరోజు తెల్లవారుజామున సుమారు 5:20 గంటల ప్రాంతంలో బెటాలియన్ గేటు వద్ద తన స్కూటీని పార్క్ చేశారు. అనంతరం ఆయన జాతీయ రహదారి 44 పై మార్నింగ్ వాక్ (నడక) కోసం బయలుదేరారు. ఆయన బళ్ళారి చౌరస్తా సమీపంలో నడుచుకుంటూ వెళ్తుండగా, అదే సమయంలో వేగంగా వచ్చిన ఒక గుర్తుతెలియని వాహనం ఆయనను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు వరప్రసాద్ రెడ్డి రోడ్డు పక్కన ఉన్న సర్వీస్ రోడ్డు కింద పడిపోయారు. తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుడు చిన్నరెడ్డి కుమారుడిగా పోలీసులు గుర్తించారు.

**సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు:**
ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించేందుకు పోలీసులు ఆ ప్రాంతంలోని సీసీటీవీ (జజుఎ) కెమెరాల ఫుటేజ్‌లను సేకరిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే వాహనంతో సహా నిందితుడు పరారైనట్లు తెలుస్తోంది. "ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. సీసీటీవీ విజువల్స్ పరిశీలిస్తున్నాం, త్వరలోనే ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తిస్తాం." --- ట్రాఫిక్ సీఐ
హెడ్ కానిస్టేబుల్ వరప్రసాద్ రెడ్డి అకాల మరణంతో బెటాలియన్‌లో మరియు ఆయన కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి.

# చింతూరు అడవుల్లో డ్రోన్ల ద్వారా సీడ్ బాల్స్.

**● ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమానికి శ్రీకారం. ● రాష్ట్రంలో తొలిసారి డ్రోన్ సాంకేతికతతో సీడ్ బాల్స్ జారవిడిచే ప్రక్రియ . ● అడవులు క్షీణించిన ప్రాంతాల్లో పచ్చదనం పునరుద్ధరణకు చర్యలు. ● వర్షాకాలం, భూ అనుకూలతల ఆధారంగా కార్యక్రమ విస్తరణ. ● పర్యావరణహిత, దేశవాళీ వృక్ష జాతుల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రణాళికలు.**

పల్లె వెలుగు చిత్తూర్. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపొందించడం, అడవుల పునరుద్ధరణ లక్ష్యంగా గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యావరణ దినోత్సవం రోజున ఎన్టీఆర్ జిల్లా మూలపాడులో ప్రారంభించిన సీడ్ బాల్స్ తయారీ, వెదజల్లే కార్యక్రమం కొనసాగుతుంది. గత నెలలో ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ ప్రక్రియను చేపట్టిన అటవీశాఖ, ఆ లక్ష్యాన్ని మించి 3.80 కోట్ల సీడ్ బాల్స్ ను ప్రజల భాగస్వామ్యంతో రూపొందించింది. వర్షాకాల అనుకూల పరిస్థితులు ఉన్న అటవీ ప్రాంతాల్లో వెదజల్లే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే 90 లక్షల సీడ్ బాల్స్ మానవ వనరుల సాయంతో వెదజల్లే కార్యక్రమాన్ని పూర్తి చేసింది. శ్రీపవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు చింతూరు అటవీ ప్రాంతంలో డ్రోన్ల సాయంతో సీడ్ బాల్స్ చల్లే కార్యక్రమం సోమవారం ప్రారంభమయ్యింది. రాష్ట్రంలో డ్రోన్ సాంకేతికతతో విత్తన బంతులు జారవిడిచే పక్రియ చేపట్టడం ఇదే తొలిసారి. మనుషులు ప్రవేశించలేని దట్టమైన అడవుల్లో వృక్ష సంపద క్షీణించిన ప్రాంతాన్ని గుర్తించి పునరుద్ధరణ కార్యక్రమం చేపట్టారు. చింతూరు అటవీ రేంజ్ పరిధిలో మొత్తం 5 లక్షల సీడ్ బాల్స్ తయారు చేయగా, అందులో ఇప్పటి వరకు 2.71 లక్షల సీడ్ బాల్స్ మానవ వనరుల సహాయంతో వెదజల్లారు. మిగిలిన సీడ్ బాల్స్ ని మారుమూల, ఎవరూ







చేరుకోలేని అటవీ ప్రాంతాల్లో డ్రోన్ సాంకేతికతతో జారవిడుస్తున్నారు. చింతూరు అటవీ ప్రాంత పరిధిలో క్షీణించిన 440.50 హెక్టార్ల అటవీ ప్రాంతాలను గుర్తించి, పునరుద్ధరణ ప్రక్రియ చేపట్టారు. లక్కవరం రిజర్వ్ ఫారెస్ట్ లో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని వర్షాకాల అనుకూల పరిస్థితుల ఆధారంగా కంసులూరు, మర్రిగూడ, దేవరపల్లి, రేపాక, వాలి సుగ్రీవ, భద్రాచలం అటవీ బ్లాకులకు విస్తరించనున్నారు. అవకాశం ఉన్న చోట మానవ వనరుల సాయంతో, లేని చోట డ్రోన్ ఆధారిత సేవలు అమలు చేస్తున్నారు. జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ, వితరణ కార్యక్రమాన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పర్యావరణ అనుకూల, దేశీయ జాతుల విత్తనాలతో తయారు చేసిన సీడ్ బాల్స్, వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో తక్షణం వెదజల్లే పక్రియ ప్రారంభించాలని సూచించారు. వేప, చింత, నేరేడు, నోని, నల్లమద్ది, ఉసిరి, రేలా, తాని తదితర వృక్ష జాతుల విత్తనాలు సోమవారం డ్రోన్ ద్వారా వెదజల్లిన వాటిలో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపొందించడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం, వాతావరణ మార్పుల ప్రభావాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఉపముఖ్యమంత్రి నిర్దేశిత సూచనలకు అనుగుణంగా అటవీశాఖ ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్తోంది.

# బాల్య వివాహాలు చట్టరీత్య నేరం

మహానంది,పల్లె వెలుగు బాల్య వివాహాలు చేయడం చట్టరీత్య నేరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ తోట కవితా పేర్కొన్నారు. మంగళవారం







మహానంది మండలం గాజుల పల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో--బేటి పడావో, బాల్య వివాహాలు, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, మైనర్ డ్రైవింగ్ పై ఈగల్, శక్తి టీం సభ్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మత్తు పదార్థాలు, పొగాకు వాడకం వల్ల మెదడు పనితీరు ఎలా దెబ్బతింటుందో వివరించారు. పొగాకు వల్ల కలిగే ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల పట్ల విద్యార్థులను అప్రమత్తం చేశారు. సామాజిక మాధ్యమాల ప్రభావంతోనో లేదా స్నేహితుల ఒత్తిడితోనో అలవాటు చేసుకునే చిన్న వ్యసనం జీవితాన్నే నాశనం చేస్తుందని హెచ్చరించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, ఇది వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పని స్పష్టం చేశారు. మైనర్ డ్రైవింగ్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే జరిమానాలతో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. 'శక్తి యాప్' డౌన్లోడ్ చేసుకుంటే మహిళలకు రక్షణ కవచంగా ఉంటుందని పేర్కొన్నారు.శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత ప్రయోజనాలను వివరించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇటీవలి కాలంలో సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళు సరికొత్త పద్ధతుల్లో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. సామాజిక మధ్యమ లో వచ్చే ఎలాంటి లింకులు గానీ డౌన్లోడ్,షేర్ చేయడం వంటివి చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి,నంద్యాల శక్తి, ఈగల్ టీం సభ్యులు డివన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు,లక్ష్మి దేవి, మనోహర్, అంగన్వాడి కార్యకర్తలు లక్ష్మీనారాయణమ్మ, మహేశ్వరి, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నీనో ప్రభావం నేపథ్యంలో రైతులందరూ తప్పనిసరిగా పంట బీమా ప్రీమియం చెల్లించి పంట నమోదు చేసుకోవాలి

**--రైతుల భవిష్యత్తుకు పంట బీమాయే రక్షణ కవచం**

**--కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గుడిసె ఆది కృష్ణమ్మ**



ఆదోని రూరల్ పల్లె వెలుగు ఎల్‌నీనో ప్రభావం కారణంగా ఈ ఏడాది కర్నూలు జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు సూచిస్తున్న నేపథ్యంలో రైతులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పిలుపునిచ్చారు. వ్యవసాయం పూర్తిగా ప్రకృతిపై ఆధారపడి ఉండటంతో వర్షాభావం, ప్రకృతి వైపరీత్యాలు, అనూహ్య పరిస్థితుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు ఆర్థిక రక్షణ కల్పించే అత్యంత ముఖ్యమైన పథకం పంట బీమా అని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి రైతు ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా తప్పనిసరిగా పంట బీమా ప్రీమియం చెల్లించి, పంట నమోదు పూర్తి చేసుకోవాలని కోరారు.

రైతులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే తమ గ్రామ వ్యవసాయ అధికారులు, రైతు సేవా కేంద్రాలు, సంబంధిత బ్యాంకులను సంప్రదించి పంట నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. పంట నమోదు చేయని రైతులు ప్రకృతి వైపరీత్యాల సమయంలో బీమా పరిహారం, ప్రభుత్వ సహాయాన్ని పొందే అవకాశాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు అండగా ఉండేలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతు కష్టాన్ని గుర్తించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కర్నూలు జిల్లా రైతులందరూ పంట బీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పంటలకు రక్షణ కల్పించుకోవాలని, ప్రతి రైతు ఈ విషయాన్ని బాధ్యతగా తీసుకుని గడువు ముగిసేలోపు నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ విజ్ఞప్తి చేశారు.

# హోళగుందలో ఎస్ఎఫ్ఐ నూతన మండల కమిటీ ఎన్నిక




హోళగుంద పల్లె వెలుగు జులై :14 విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ నాయకుడు నాగరాజు పేర్కొన్నారు. హోళగుందలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మండల జనరల్ బాడీ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంతో పాటు విద్యార్థి హక్కుల సాధన కోసం విద్యార్థులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 16 మంది సభ్యులతో కూడిన నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా మల్లయ్య, మండల కార్యదర్శిగా ఉచ్చీరప్ప, ఉపాధ్యక్షులుగా ప్రకాష్, ఆనంద్, యశ్వంత్, సహాయ కార్యదర్శులుగా గాదలింగప్ప, అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. అలాగే 11 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్షుడు, కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు మండలంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు, ఆదోని మెడికల్ కళాశాల పనులను వెంటనే ప్రారంభించాలనే డిమాండ్‌తో పాటు స్థానిక విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, నరసింహ, సంజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బహుళ పంటలతో రైతులకు లాభాలు..

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 14 : బండి




ఆత్మకూరు మండల పరిధిలోని కడమలకాలువ వెంగలరెడ్డిపేట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులలో రైతులు పంట బీమా చేసుకోవడానికి జులై 31 వ తారీకు ఆఖరి కావున రుణాలు పొందిన రైతులు బ్యాంకులో ప్రీమియం చెల్లించి బీమా చేయించుకోవాలని, రుణం తీసుకొని రైతులు సిఎస్ సి సెంటర్ లో పంట బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఏక పంట కాకుండా బహుళ పంటలు వేసుకోవడం వలన రైతులకు ఆర్థికంగా లాభాలు ఉంటాయని, వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని వారు తెలిపారు. వరి పంట సాగులో సూడోమోనస్ బయోఫస్టిసైడ్ పిచికారి చేసుకోవడం వలన నెల రోజుల నుంచి సంక్రమించే తెగుళ్లు 20 నుంచి 30 రోజుల పాటు తగ్గించుకోవచ్చునని అన్నారు. నార కొసలు తుంచి నాటుకోవడం వలన కాండం తొలుచు పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చునని, అంతే కాకుండా పిలకలు అధికంగా రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల వైస్ ఎంపీపీ రాగల రమణ, వ్యవసాయ విస్తరణ సిబ్బంది శక్రు నాయక్, వీఆర్వో వెంకటేశ్వర్లు పంచాయతీ సెక్రెటరీ పలువురు రైతులు పాల్గొన్నారు.

# అగ్రహార శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ముఖద్వార ప్రారంభోత్సవం

హోళగుంద పల్లె వెలుగు జులై :14 హోళగుంద గ్రామ కాలువ క్రింద నుంచి అగ్రహార శ్రీ



ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే మార్గంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో నిర్మించిన నూతన ముఖద్వారాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్రహార శ్రీ ఆంజనేయస్వామి భక్త బృందం ప్రత్యేక పూజలు నిర్వహించి ముఖద్వారాన్ని ప్రారంభించింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ విజయవంతంగా ముగిసింది.

# ఓ మనిషీ.. కోపం వద్దు.. ఓర్పు, మౌనమే నీ హద్దు కావాలి

పల్లె వెలుగు :- ఓ మనిషీ... కోపం వచ్చినప్పుడు కఠినమైన మాటలు మాట్లాడవద్దు. నోరు జారిన ఒక్క మాటైనా మనసుల మధ్య దూరాన్ని



పెంచుతుంది. కోపంతో ఎదుటివారిని రగిలించవద్దు. మాటలతో మంటలు రేపవద్దు. మన కోపమే మనకు పెద్ద శత్రువు. మన శాంతమే మనకు రక్ష. కోపం బంధాలను, అనుబంధాలను తెంచేస్తుంది. పగను, ప్రతీకారాన్ని పెంచుతుంది. ఆవేశంతో వేసే ప్రతి అడుగు ఆలోచనలేని పరుగు వంటిదే. అదుపు తప్పే ముందే కోపాన్ని అణచివేయగలిగితేనే ప్రశాంతత లభిస్తుంది. అవగాహన, ఆత్మీయత, ఆప్యాయతలే అభిమానానికి ఆలంబన కావాలి. ఆవేశం ఎక్కువైనప్పుడు గట్టిగా ఒక శ్వాస తీసుకో. ఆ ప్రదేశం నుంచి కొద్దిసేపు దూరంగా వెళ్లి మనసును ప్రశాంతంగా ఉంచుకో. నీకు ఇష్టమైన మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చిరునవ్వు చిందించు. పచ్చని ప్రకృతిని, చెట్లను చూస్తూ మనసును ఆహ్లాదపరుచుకో. కొద్దిసేపు నడిస్తే కోపం మంచులా కరిగిపోతుంది. మనసును వేరే విషయంపై కేంద్రీకరిస్తే శాంతి నీ చెంతకు చేరుతుంది. చింత దూరమై, స్థిరచిత్తంతో సానుకూల దృక్పథం పెంపొందుతుంది. ఎదుటివారు కోపంగా మాట్లాడుతున్నప్పుడు నువ్వు మాత్రం మౌనంగా ఉండు. వారు తిట్టినా, తిట్టకపోయినా కొద్దిసేపు నిశ్శబ్దాన్ని పాటించు. ఓర్పును మించిన ఆయుధం లేదు. మౌనాన్ని మించిన సమాధానం లేదు. కొన్ని సమస్యలకు కాలమే పరిష్కారాన్ని చూపిస్తుంది. కోపం వచ్చిన వేళ మౌనంగా ఉండగలిగితే ఎలాంటి సమస్యనైనా సులభంగా అధిగమించవచ్చు. మౌనంగా ఉండడం చేతకానితనం కాదు... అది గొప్ప శక్తి. కోపాన్ని మౌనంతో జయించినప్పుడే మనసుకు నిజమైన శాంతి లభిస్తుంది. కోపం మనిషి విచక్షణను కోల్పోయేలా చేస్తుంది. ఓర్పు, మౌనం అనే హద్దులు దాటకుండా ఉంటే ఎలాంటి క్లిష్ట పరిస్థితినైనా సులభంగా ఎదుర్కోవచ్చు. అందుకే ఓర్పు, మార్పు, మౌనాన్ని మన జీవనశైలిగా మార్చుకుందాం. కోపరహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దాం. నేదునూరి కనకయ్య అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం, కరీంనగర్

# రైతులు పంటల భీమా చేయించుకోవాలి: ఏవో

మహానంది, పల్లె వెలుగు గ్రామాల్లో వివిధ పంటలను సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా






పంటల భీమా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.నాగేశ్వర్ రెడ్డి సూచించారు. మంగళవారం మహానంది మండలంలోని బొల్లవరం, తమ్మడపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.. రైతులు సాగుచేసిన వివిధ పంటలకు రైతు సేవ కేంద్రాల్లో నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో పంట బీమా చేయించుకోవాలని, వరి పంటకు ఎకరాకు రూ.800, మొక్కజొన్నకు రూ.660, మినుము పంటకు రూ.190 ప్రీమియం చెల్లించాలని తెలిపారు. వరి పంటకు ప్రీమియం చెల్లించడానికి ఆఖరి తేదీ ఆగస్టు 15 అని, మొక్కజొన్న , మినుము పంటలకు జూలై 31వ తేదీగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో బీమా పథకం రైతులకు ఎంతో మేలు చేస్తుందని, పంట బీమా కొరకు ఫార్మర్ ఐడి తప్పనిసరి అన్నారు. ఉద్యాన శాఖ అధికారి హరేంద్ర మాట్లాడుతూ.. రైతులు అరటి పంటకు జూలై 31వ తేదీ లోపు ఎకరాకు రూ.2,750 చెల్లించి ఇన్సూరెన్స్ చేసుకోవాలన్నారు. అరటి పంటకు వాతావరణ ఆధారిత బీమా పథకం వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు , గ్రామ వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, భవ్య శ్రీ, రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) షెడ్యూల్ సవరణ.

**● సవరించిన షెడ్యూల్ మేరకు కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి. ● ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలి. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 01.07.2026 అర్హత తేదీతో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్) కార్యక్రమానికి సంబంధించి సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి ఈ ఓ), ఆంధ్రప్రదేశ్ సంబంధిత అధికారులకు సవరించిన కార్యాచరణ షెడ్యూల్‌ను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి సర్వే కార్యక్రమం 2026 జూన్ 15 నుండి జూలై 24 వరకు కొనసాగనుందన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను జూలై 24 నాటికి పూర్తి చేయాల్సి ఉంటుంది. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనుండగా, అదే రోజు నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు.

అనంతరం జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు అందిన క్లెయిమ్స్, అభ్యంతరాలను విచారించి పరిష్కరించే ప్రక్రియ చేపట్టి, అక్టోబర్ 3, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించబడుతుందని కలెక్టర్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన సవరించిన షెడ్యూల్‌ను సంబంధిత ఎన్నికల అధికారులు, బీఎల్ఓలు, ఎన్నికల సిబ్బంది తక్షణమే అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే ప్రజలకు ఈ షెడ్యూల్‌పై పూర్తి అవగాహన కల్పించేందుకు అందుబాటులో ఉన్న అన్ని ప్రచార మాధ్యమాలను వినియోగించి విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సవరించిన షెడ్యూల్‌ను లిఖితపూర్వకంగా తెలియజేసి, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎన్నికల యంత్రాంగానికి కలెక్టర్ ఆదేశించారు.



# నల్లమల ఘాట్ రోడ్డులో టిప్పర్ బోల్తా..

## డ్రైవర్ అప్రమత్తతో తప్పిన పెను ప్రమాదం..






మహానంది, పల్లె వెలుగు మహానంది మండల పరిధిలోని నంద్యాల –గిదలూరు రహదారి నుంచి గిద్దలూరు వైపు టిప్పర్ వెళ్తుంది. అదే సమయంలో గిద్దలూరు నుంచి మార్కాపురం బస్సు నంద్యాలకు వెళుతూ ఎదురుగా రావడంతో టిప్పర్ డ్రైవర్ అప్రమత్తమై బస్సును తప్పించి, మోరిని ఢీ కొట్టాడు. వెంటనే డ్రైవర్ కిందికి దూకడంతో లోయలో టిప్పర్ పడిందని ప్రయాణికులు తెలిపారు. ఘటనలో టిప్పర్ డ్రైవర్ అప్రమత్తంతో సుమారు బస్సులోని 60 మంది ప్రయాణికులకు పెను ప్రమాదం తప్పడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. మహానంది రోడ్డు విభాగం పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు.

## వర్షాల కోసం అంబాపురంలో గంగమ్మకు ప్రత్యేక పూజలు

పల్లె వెలుగు, బేతంచెర్ల ప్రతినిధి, జులై 14: బేతంచెర్ల మండలం అంబాపురం గ్రామంలో వర్షాలు కురవాలని గ్రామ ప్రజలు కులమతాలకు అతీతంగా గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ముందుగా కప్పకు పూజలు చేసి ఊరేగింపు జరిపారు. అనంతరం ఊరు శివారులో వెలసిన ఊరకుంట వద్దకు చేరుకుని గంగమ్మకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. భక్తులు ఉపవాసాలు ఉండి గంగమ్మకు పాలాభిషేకం చేశారు. బాణం కుండతో పొంగుపాలు పొర్లించి గ్రామంలో సుభిక్షత కలగాలని మొక్కులు తీర్చుకున్నారు. పూజల అనంతరం గ్రామమంతా తిరిగి భక్తులకు పాల పాయసం పంచిపెట్టారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండాలని ప్రజలు గంగమ్మను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పి.రామమోహన్, సూర్యనారాయణ, మధుశేఖర్, మద్దిలేటి, తిమ్మయ్య, ఎర్రన్న తదితరులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# నేలలో తేమ మాయం... రైతు కళ్లలో కన్నీరు కాయం!

● తేమ లేక నెల రోజుల పత్తి... ● మొలక దశలో మిరప పంటలు ఎండుముఖం... ● వర్షం కోసం ఆకాశం వైపు రైతుల ఆశల చూపు





హాళగుంద పల్లె వెలుగు జులై :14 వర్షాభావంతో మండలంలోని రైతుల ఆందోళన రోజురోజుకూ పెరుగుతోంది. నెల రోజుల వయస్సు ఉన్న పత్తి పంటతో పాటు ఇటీవల మొలకెత్తిన మిరప నారు నేలలో తేమ పూర్తిగా తగ్గిపోవడంతో ఎండుముఖం పడుతోంది. పచ్చగా ఉండాల్సిన పత్తి మొక్కలు వాడిపోతుండగా, మిరప మొలకలు నీరులేక నేలకూలే పరిస్థితి కనిపిస్తోంది.విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం భారీగా పెట్టుబడులు పెట్టిన రైతులు ఇప్పుడు వర్షం కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. మరో నాలుగు నుంచి ఐదు రోజుల్లో వర్షం కురవకపోతే పత్తి, మిరప పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు మండుతున్న ఎండలు, మరోవైపు నేలలో తేమ పూర్తిగా మాయమవడంతో పొలాల్లోని ప్రతి మొక్క బతుకుపోరాటం చేస్తోంది. పంటల పరిస్థితిని చూసి రైతుల కళ్లలో కన్నీరు కనిపిస్తోంది. అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు తగిన సూచనలు ఇవ్వడంతో పాటు అవసరమైతే సహాయక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## బైక్ పార్కింగ్ విషయంలోరెండు కుటుంబాల మధ్య ఘర్షణ

### -ఏడుగురిపై కేసునమోదు

దొర్నిపాడు జులై 14 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో బైక్ పార్కింగ్ విషయంలో రెండు కుటుంబాలు ఘర్షణ పడ్డ ఘటనలో ఏగురుగిరిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐశ్రీకాంత్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కిష్టిపాడు గ్రామానికి చెందిన చిన్నపుల్లారెడ్డి, సుధీర్ అనే వ్యక్తులు బైక్ పార్కింగ్ విషయంలో గొడవ పడ్డారు. దీంతో గొడవ తీవ్రం కావడంతో రెండు కుటుంబాలు కర్రలు, ఇటుకలతో ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. దీంతో చిన్ని పుల్లారెడ్డి అనే వ్యక్తి సుధీర్, మహేశ్వరిలపై ఫిర్యాదు చేయగా, సుధీర్ అనే వ్యక్తి చిన్నపుల్లారెడ్డి, పావని, దస్తగిరి రెడ్డిలపై ఫిర్యాదు చేయగా ఇరువురి పిర్యాదు మేరకుఆరువర్గాలపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు,

# పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత

☛కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

☛పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం







పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నట్లు కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్) కార్యక్రమంలో భాగంగా మెడికవర్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షేమం నగరపాలక సంస్థకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతిరోజూ శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమని, వారి ఆరోగ్య సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.నమస్తే కార్యక్రమం లక్ష్యాలకు అనుగుణంగా యాంత్రీకృత పారిశుద్ధ్య వ్యవస్థలను ప్రోత్సహించడం, ప్రమాదకర మానవ పారిశుద్ధ్య విధానాలను నిర్మూలించడం, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగాన్ని విస్తృతం చేయడం, పారిశుద్ధ్య కార్మికుల వృత్తి భద్రత, ఆరోగ్య పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి, సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం కట్టుబడి ఉన్నైనా
వైద్య శిబిరంలో రక్తపోటు, యాదృచ్ఛిక రక్త చక్కెర పరీక్ష, ఈసీజీ, ఊపిరితిత్తుల పనితీరు పరీక్ష, ద్విమితీయ ఎకో పరీక్ష, నేత్ర పరీక్ష, దంత పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అవసరమైన వారికి నిపుణులైన వైద్యులు ఆరోగ్య సలహాలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, సానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, మెడికవర్ ఆసుపత్రి జనరల్ మేనేజర్ వై. మహేశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎస్. ఖాదర్ బాషా, పల్మనాలజీ నిపుణులు డాక్టర్ వినోద్ ఆచారి, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ రఘునందిని, ప్రసూతి ఆ స్త్రీరోగ నిపుణురాలు డాక్టర్ పావని, జనరల్ మెడిసిన్ నిపుణుడు డాక్టర్ ఇమ్రాన్, వైద్య శిబిర సమన్వయకర్తలు బాలన్న, బాల మద్దిలేటి, శేష నాయుడు, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)గడువు పెంపు..

# మిగిలిన వారు ఎన్యూమరేషన్ చేసుకోవాలి

**- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ గడువును ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించిన నేపథ్యంలో, ఇంకా ఎన్యూమరేషన్ పూర్తి చేయని అర్హులైన ఓటర్లందరూ వెంటనే తమ బీఎల్‌వోను సంప్రదించి ప్రక్రియను పూర్తిచేసుకోవాలని ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్వో), నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. మంగళవారం ఆయన పాత బస్టాండ్, కొత్తపేట ప్రాంతాలకు చెందిన 173, 174, 175వ పోలింగ్ కేంద్రాల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గడువు పొడిగించబడిన అవకాశాన్ని ప్రతి అర్హ ఓటరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంకా ఎన్యూమరేషన్ పూర్తి చేయని వారు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా సంబంధిత బీఎల్‌వోను సంప్రదించి అవసరమైన వివరాలను సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితాలో పేరు కొనసాగాలంటే ఎన్యూమరేషన్ ప్రక్రియను తప్పనిసరిగా పూర్తిచేయాలని, అర్హులెవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. బిఎల్వో వివరాలు తెలియకపోతే కేంద్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్‌లో ఈపిక్ నెంబర్ నమోదు చేస్తే, సంబంధింత బిఎల్వో పేరు, ఫోన్ నెంబర్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్వో, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ ఏఈఆర్వో ప్రవీణ్ కుమార్ రెడ్డి, సూపర్వైజర్ సుహైల్, తదితరులు పాల్గొన్నారు.

# సర్ కు ఉరుకులు... పరుగులు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 14 : ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రత్యేక సవరణ కార్యక్రమం అధికారుల గుండెల్లో గుబులు రేపింది. గత జూన్ నెల 15వ తేదీ నుండి సర్ ప్రోగ్రామ్ సంబంధించి సవరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈనెల 14వ తేదీలోగా 100% ఎన్యుమరేషన్ పూర్తిచేయాలని అధికారులు ఆంక్షలు విధించారు. ఇందుకు సంబంధించి బండి ఆత్మకూరు మండలంలో 45 మంది బూతు లెవెల్ అధికారులను నియమించారు. ఎన్నికల కమిషన్ గడువు సమీపిస్తున్న తరుణంలో ఈ విషయంపై అలసత్వం వహిస్తున్న బిఎల్ఓ లపై ప్రత్యేక దృష్టి సారించారు. వీడియో కాన్ఫరెన్స్ లతో ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న 12 మంది బూతు లెవెల్ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఎనిమరేషన్ విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్న బిఎల్ఓ లను గుర్తించి తాసిల్దార్ పద్మావతమ్మ గ్రామ సందర్శించి వారిని అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించారు. సోమవారం గ్రామాలను సందర్శించి బూత్ లెవెల్ ఆఫీసర్ల పనితీరును ప్రత్యేకంగా పరిశీలించారు. సోమవారం రాత్రి బండి ఆత్మకూరులో సచివాలయంలోనే తిష్ట వేసి ఎనిమరేషన్ విధానాన్ని పరిశీలించే ప్రక్రియలో మునిగి తేలారు. చాలామంది బిఎల్వోలు సర్ కార్యక్రమంలో అవస్థలు పడ్డారు. గ్రామాలలో నుండి వలసలు వెళ్లినవారు, మరణించిన వారు, అందుబాటులో లేని వారి వివరాలు తెలియక ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంలో బిఎల్ఓ లకు బూత్ లెవెల్ ఏజెంట్ల నుండి సహకారం పూర్తిగా కరువైంది.ఈ విషయంపై మొదట్లో ఉత్సాహం చూపిన బూతు లెవెల్ ఏజెంట్లు తర్వాత ఆసక్తి కన పరచక లేకపోయారు. కొందరు నాయకులు మాత్రం సర్ కార్యక్రమానికి తామే అవగాహన కల్పిస్తున్నామన్నా రీతిలో ఫోటోలకు ఫోజులు ఇచ్చి వెళ్లిపోయారు. అయితే మంగళవారం ఉదయం 10 గంటల సమయం నాటికే మండలంలో 100% ప్రత్యేక సవరణ కార్యక్రమం జరిగిందని తహసిల్దార్ పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో ఎన్నికల కమిషన్ మరో పది రోజులపాటు సవరణ కార్యక్రమానికి గడువు పొడిగించింది. నిర్ణీత గడువులోగా ఎనిమరేషన్ పూర్తి చేయాలన్న ఉన్నతాధికారుల ఆంక్షలతో బూతు లెవెల్ అధికారులు ఉరుకులు పరుగులు తీయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి... వ్యవసాయ అధికారి సుమతి.







రుద్రవరం. పల్లె వెలుగు : వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుమతి తెలిపారు. మంగళవారం
రుద్రవరం మండలం లోని కె కొత్తూరు చిన్నయ్య స్వామి చెంచు గూడెం లలో వ్యవసాయ అధికారిని జి. సుమతి ఆధ్వర్యంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ఎల్ నినో ప్రభావం వలన వర్షాలు తక్కువగా కురుస్తున్నాయి కాబట్టి రైతులు వరి పంట వైపు మొగ్గు చూపకుండా ఆరుతడి పంటలైన మినుము ,పెసర మొక్కజొన్న తదితర పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. అలాగే డ్రిప్ మరియు స్పిన్కర్ కావలసిన రైతులు రైతు సేవ కేంద్రాలు సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారి రాజు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉమాదేవి అనిమల్ హస్బెండ్ ఏహెచ్ ఏ బాలు నాయక్ గ్రామ పెద్దలు కుళ్లాయి రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వృద్ధుల రక్షణకు భరోసా 'ఎల్డర్ లైన్' 14567

**☛ఉచిత టోల్ ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సమాజంలో వృద్ధులు, సీనియర్ సిటిజన్ల రక్షణ, సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్ '14567' (ఎల్డర్ లైన్) వృద్ధులకు ఎంతగానో దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. వృద్ధాప్యంలో ఒంటరితనం, ఆరోగ్య సమస్యలు, ఇతర ఇబ్బందులతో సతమతమయ్యే సీనియర్ సిటిజన్లకు ఈ హెల్ప్‌లైన్ ఒక రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. పూర్తిగా ఉచితంగా సేవలందించే ఈ 'ఎల్డర్ లైన్' (14567) ద్వారా వృద్ధులు కింది సేవలను పొందవచ్చని వివరించారు: ఆరోగ్య సమాచారం: వృద్ధుల ఆరోగ్య సమస్యలకు సంబంధించి సమీపంలోని ఆసుపత్రులు, వైద్య సేవల వివరాలను తెలుసుకోవచ్చు.

ప్రభుత్వ గుర్తింపు కార్డులు: సీనియర్ సిటిజన్ కార్డు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల దరఖాస్తు ప్రక్రియలో అవసరమైన సహాయం అందిస్తారు.

ఆర్థిక, పెన్షన్ సలహాలు: వృద్ధాప్య పెన్షన్లు, బ్యాంకింగ్ లావాదేవీలు, వివిధ రకాల బిల్లుల చెల్లింపులపై తగిన సలహాలు ఇస్తారు.




ఉచిత న్యాయ సహాయం: ఆస్తుల పంపిణీ, వీలునామా (విల్) రాయడం వంటి లీగల్ విషయాల్లో ఉచిత న్యాయ సలహాలు లభిస్తాయి.

రక్షణ, భద్రత: ఇంట్లోగానీ, బయటగానీ వృద్ధులపై వేధింపులు, దాడులు జరిగితే ఈ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. అవసరమైన పక్షంలో తక్షణ పోలీస్ సహాయాన్ని కూడా చేకూరుస్తారు.

ఆసరా సేవలు: ఇంట్లో ఉండి పరిచర్యలు చేయడానికి కేర్ టేకర్లు లేదా నర్సుల వివరాలు కావాలన్నా ఈ హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చు. ఇంట్లో ఉండే ఒక్క ఫోన్ కాల్‌తో ఈ సేవలన్నింటినీ ఉచితంగా పొందవచ్చని, మన చుట్టుపక్కల ఉన్న సీనియర్ సిటిజన్లకు ఈ సమాచారాన్ని చేరవేసి వారి భద్రతకు భాగస్వాములు కావాలని అధికారులు, సామాజిక విశ్లేషకులు కోరుతున్నారు. మరింత సమాచారం కోసం ఎప్పుడైనా '14567' నెంబర్‌కు సంప్రదించవచ్చని సూచించారు.

# పారిశ్రామిక ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలి

**-- మౌలిక వసతుల కల్పనలో జాప్యం వద్దు**

**-- డ్రోన్ సిటీ, ఎన్ఐసీడీసీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న డ్రోన్ సిటీ, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (చీ×జణజ) ప్రాజెక్టులకు సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఓర్వకల్లు మండలం కొమరోలు గ్రామంలో ఏర్పాటు చేయనున్న డ్రోన్ సిటీ మొదటి దశ పనులతో పాటు, గుట్టపాడు సమీపంలో అభివృద్ధి చెందుతున్న ఎన్ఐసీడీసీ ప్రాజెక్టు పనుల పురోగతిని ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ.. జిల్లా పారిశ్రామికాభివృద్ధికి ఈ రెండు ప్రాజెక్టులు ఎంతో కీలకంగా మారనున్నాయని, మౌలిక వసతుల పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**తొలి దశలో 120 ఎకరాల్లో అభివృద్ధి పనులు**

మొత్తం 600 ఎకరాల విస్తీర్ణంలో డ్రోన్ సిటీ నిర్మాణం చేపడుతుండగా, తొలి దశ కింద 120 ఎకరాల్లో రహదారులు, డ్రైన్లు, కల్వర్టులు, విద్యుత్ సరఫరా తదితర మౌలిక సదుపాయాల పనులు కొనసాగుతున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

**లక్ష్యానికి అనుగుణంగా ఎన్ఐసీడీసీ ప్రాజెక్టు**

గుట్టపాడు సమీపంలో 2,621 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న ఎన్ఐసీడీసీ ప్రాజెక్టు పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. మూడేళ్ల కాలపరిమితితో అమలవుతున్న ఈ మెగా ప్రాజెక్టులో రోడ్లు, విద్యుత్ వసతులతో పాటు కామన్ ఎఫ్లుయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (జజుూ), సివేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ూూ) నిర్మాణ పనులు సాగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే మొదటి సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేశామని అధికారులు వివరించగా, మిగిలిన కాలపరిమితి పనులను కూడా అదే ఉత్సాహంతో వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.

ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యా సాగర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సానుకూల దృక్పథం 80 శాతానికి పెరగాలి

**☛ అదనపు డబ్బులు వసూలు చేస్తే గ్యాస్ ఏజెన్సీలపై కఠిన చర్యలు**

**☛ డెలివరీ బాయ్స్‌కు ఆన్‌లైన్‌లోనే జీతాలు చెల్లించాలి**

**☛ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ హెచ్చరిక**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గ్యాస్ ఏజెన్సీలు ప్రజల్లో సానుకూల దృక్పథాన్ని (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్) పెంపొందించి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 'దీపం–2' పథకం ద్వారా ప్రజలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను సరఫరా చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో గ్యాస్ ఏజెన్సీలు, డెలివరీ బాయ్స్ తీరు వల్ల ఆశించిన స్థాయిలో ప్రజా సానుకూలత రావడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. డెలివరీ బాయ్స్ సిలిండర్ల సరఫరా సమయంలో అదనపు సొమ్ము వసూలు చేస్తుండటం వల్లే జిల్లా సూచికలో వెనుకబడి ఉందన్నారు. అదనపు వసూళ్లకు పాల్పడే వారిపై ఏజెన్సీలు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిబంధనలు ఉల్లంఘించిన మూడు ఏజెన్సీలపై ఐఓసీ (ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్) చర్యలు తీసుకుందని, కొన్ని ఏజెన్సీలకు రూ. 2 లక్షల నుండి రూ. 8 లక్షల వరకు జరిమానా విధించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పదే పదే హెచ్చరించినా తీరు మార్చుకోని పెద్దకడబూరుకు చెందిన మాధురి గ్యాస్ ఏజెన్సీ కస్టమర్లను సమీపంలోని ఇతర ఏజెన్సీకి ట్యాగ్ (బదిలీ) చేస్తున్నట్లు ప్రకటించారు. ఏజెన్సీలు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజా సానుకూలతను 80 శాతానికి పెంచేలా చూడాలన్నారు.

**తప్పులు చేస్తే ఉపేక్షించేది లేదు: జేసీ నూరుల్ ఖమర్**

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ.. గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుండి రూపాయి కూడా అదనంగా తీసుకోరాదని తేల్చి చెప్పారు. ఏజెన్సీలు తమ సిబ్బందికి జీతాలను కేవలం బ్యాంక్ లేదా డిజిటల్ పేమెంట్ల ద్వారానే చెల్లించాలని, నగదు రూపంలో ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో శివ బాలాజీ (సీ–బెలగల్), మాధురి గ్యాస్ ఏజెన్సీ (పెద్దకడబూరు), విజయ గ్యాస్ (కర్నూలు), సూర్య గ్యాస్, విష్ణుప్రియ తదితర ఏజెన్సీల పనితీరును జేసీ సమీక్షించారు. డెలివరీ బాయ్స్ సంఖ్య, వాహనాలు, జీతాల చెల్లింపు విధానం, ఫిర్యాదులపై ఎంతమందిని తొలగించారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది జీతాలు, వాహనాల వివరాలను డీఎస్ఓ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు.

సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ల పనితీరును సమీక్షించిన జేసీ.. ప్రతి గ్యాస్ ఏజెన్సీని క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి సమగ్ర నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ఇకపై ఎటువంటి పొరపాట్లు జరిగినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అంతకుముందు జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్ఓ) రాజా రఘువీర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లాలోని 41 ఏజెన్సీల పనితీరును, ప్రజా సానుకూలత వివరాలను వివరించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ ఏడీ నారాయణమూర్తి, డిప్యూటీ తహసీల్దార్లు, గ్యాస్ కంపెనీల ప్రతినిధులు, ఏజెన్సీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మూడు రెట్లు ధరకు స్టాంపులు.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద స్టాంపు పత్రాల విక్రయంలో భారీ అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించాల్సిన నాన్ జ్యుడీషియల్ స్టాంపు




పత్రాలను కొందరు లైసెన్సు కలిగిన విక్రేతలే మూడు రెట్లు వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. రూ.100 విలువైన స్టాంపు పత్రాన్ని రూ.300కు, రూ.50 స్టాంపును రూ.200కు, రూ.20 స్టాంపును రూ.120కు విక్రయిస్తూ ప్రజల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసరంగా రిజిస్ట్రేషన్‌లు, అఫిడవిట్లు, ఒప్పందాలు, ఇతర న్యాయపరమైన అవసరాల కోసం వచ్చే ప్రజల పరిస్థితిని ఆసరాగా చేసుకుని అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిసరాల్లోనే ఈ వ్యవహారం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. స్టాంపు పత్రాల కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్‌లో విక్రయిస్తున్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా యంత్రాంగం, స్టాంపులు--రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు వెలికితీసి అక్రమాలు రుజువైతే బాధ్యులైన లైసెన్సు విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ ధరలకే స్టాంపు పత్రాలు అందుబాటులో ఉండేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# దంపతుల ఆత్మహత్య.





పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నంద్యాల పట్టణంలోని సంజీవ్‌నగర్‌లో మంగళవారం హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. వృద్ధ దంపతులు అంకిరెడ్డి (65), అనురాధ (56) తమ నివాసంలోని వేర్వేరు గదుల్లో ఉరివేసుకుని మృతిచెందారు. వయోభారం కారణంగా కుమారుడికి భారంగా మారకూడదనే ఆవేదనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రాథమిక విచారణలో పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. వారి మృతితో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి.

# పట్టణ శుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకం.

**- మున్సిపల్ కమిషనర్ బి శేషన్న.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. పట్టణ శుభ్రతలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న పేర్కొన్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ బి శేషన్న మాట్లాడుతూ పారిశు ధ్య కార్మికులు అంకితభావంతో పని చేస్తున్నా రని తెలిపారు. ఇబ్బందులు ఎదురైనా, పరిక రాలు సక్రమంగా పని చేయకపోయినా.. అధి కారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాలనీల్లో నిర్ణీత సమ యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని కాలువల్లో వ్యర్థా లను తొలగించాలని పేర్కొన్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విక్రమ్. శభరిష్. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# నంద్యాల ఏఎస్పీగా సుస్మిత బాధ్యతల స్వీకరణ.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. భారత పోలీసు సేవ (ఐపీఎస్) అధికారి సుస్మిత




మంగళవారం నంద్యాల అదనపు పోలీసు సూపరింటెండెంట్ (ఏఎస్పీ)గా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా పోలీసు అధికారులతో ఆమె సమావేశమై శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు సత్వర పోలీసు సేవలందించే అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సందర్భంగా జిల్లా పోలీసు శాఖకు చెందిన పలువురు అధికారులు, సిబ్బంది ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు కృషి చేస్తానని, చట్టవ్యవస్థ పరిరక్షణతో పాటు ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తానని ఏఎస్పీ సుస్మిత పేర్కొన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. జిల్లా పోలీసు శాఖలో ఆమె బాధ్యతల స్వీకరణకు ప్రాధాన్యత నెలకొంది.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ
# అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

☛వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి

☛కల్లూరు అర్బన్ పరిధిలోని పలు వార్డుల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో. ఎన్నికల కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ (ా×= – రాజూవఎఖుశ్రీ ×త్వఅంఅజవ =వజఱఅంఅశీఅ) ఓటరు జాబితా ప్రత్యేక సవరణ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ చివరి దశ ప్రక్రియలో భాగంగా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్ 19, 20, 21, 32, 35, 37, 41వ వార్డుల్లో జరుగుతున్న



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియ గడువును మరో పది రోజుల పాటు పొడిగించడం ప్రజలకు లభించిన మంచి అవకాశమన్నారు. ఈ గడువును ఉపయోగించుకుని ఓటర్లు తమ వివరాలను సరిచేసుకోవాలని, అలాగే కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సిన యువతీ యువకులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. వార్డుల పరిధిలో ఓటరు నమోదు ప్రక్రియ సజావుగా సాగేలా నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ పరిధిలోని సదరు వార్డులకు చెందిన మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, వైఎస్ఆర్సీపీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు: నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- ఏడీఏ సునీత



పల్లె వెలుగు –ప్యాపిలి రైతులకు నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయించినా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించినా డీలర్లపై కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ ఏ డి ఏ సునీత, మండల వ్యవసాయ అధికారి రాజేష్ హెచ్చరించారు. మంగళవారం కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ సీడ్స్ దుకాణాలపై వారు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.


?ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను, నిల్వ ఉన్న ఎరువుల వివరాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. దుకాణాల వెలుపల తప్పనిసరిగా ధరల పట్టికను ప్రదర్శించాలని డీలర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏడీఏ సునీత మాట్లాడుతూ..

?"ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతీ విక్రయానికి రైతులకు ఖచ్చితంగా జీఎస్టీ తో కూడిన రసీదులు అందించాలి. ఏ దుకాణదారుడైనా నిల్వలను దాచిపెట్టి కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం" అని హెచ్చరించారు.రైతులు తాము కొనుగోలు చేసే ప్రతి విత్తన బస్తా ఎరువుల బస్తాకు సంబంధించిన రసీదులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. అనధికారికంగా, పత్రాలు లేకుండా ఎవరైనా విక్రయాలు జరిపితే తమకు సమాచారం అందించాలని కోరారు. దుకాణాల్లో అనుమతి పొందిన బ్రాండ్ల మాత్రమే విక్రయించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించని యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

?ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది స్థానిక ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాచాని సోమనాథ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 14 రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, మాచాని సోమప్ప







మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు డా మాచాని సోమనాథ్" 43వ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని వారి స్వగృహంలో బీజేపీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్" కలిసి డా మాచాని సోమనాథ్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.

అనంతరం కూటమి ప్రభుత్వ భావిష్యత్తు రాజకీయాల గురించి చర్చించడం జరిగింది.. ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో దీర్ఘాయుష్షుతో ముందుకు సాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు బిఎల్ నారాయణ , పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర , బిజెపి బీజేవైఎం కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు లోకేష్ గారు, బిజెపి మిట్టసాపురం సీనియర్ నాయకులు రామలింగప్ప, పరశురాముడు, బిజెపి సీనియర్ నాయకులు 17వ వార్డు ఇంచార్జ్ వడ్డే బజారి, 25 వ వార్డు ఇంచార్జ్ మల్లికార్జున, తిమ్మప్ప, నందవరం మండలం ఎస్సి మోర్చా మండల అధ్యక్షుడు కళ్ళెల్ శివ, నందవరం ఆది ఆంధ్ర స్కూల్ చైర్మన్ శివ, మరియు బిజెపి కార్యకర్తలు, సోషల్ మీడియా కన్వీనర్ వాల్మీకి దండు వీరేష్ పాల్గొన్నారు

# ముద్రగడ పద్మనాభం మృతికి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సంతాపం

అనపర్తి, జూలై పల్లె వెలుగు ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన, కాపు ఉద్యమ




సారథి, మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్రగడ పద్మనాభం మృతి చెందడం రాష్ట్ర రాజకీయాల్లో తీరని లోటు. ఆయన మరణవార్త తెలుసుకున్న అనపర్తి మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ, ముద్రగడ ప్రజా జీవితంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

ముద్రగడ పద్మనాభం అంటే కేవలం ఒక పేరు కాదు, అది ఒక పోరాట పటిమకు నిదర్శనం. సమాజంలో అణగారిన వర్గాల హక్కుల కోసం, ముఖ్యంగా కాపు సమాజ సామాజిక న్యాయం కోసం ఆయన తన జీవితాన్ని ధారపోశారు. దశాబ్దాల పాటు కాపు రిజర్వేషన్ల మరియు సామాజిక న్యాయం కోసం ఏమాత్రం వెనకడుగు వేయకుండా పోరాడిన ధీశాలి ఆయన. రాష్ట్ర మంత్రిగా, ప్రజా ప్రతినిధిగా అనేక బాధ్యతలు చేపట్టినప్పటికీ, ప్రజల సమస్యలపై ఆయన ఎప్పుడూ తన గళాన్ని వినిపిస్తూనే ఉన్నారు. తన స్వార్థం కంటే సమాజ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చిన నాయకుడిగా, భావితరాలకు ఆయన ఒక పాఠం లాంటి వారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ, "ముద్రగడ పద్మనాభం పోరాటాలకు మారుపేరు. సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన తెగింపు, అంకితభావం అరుదైనవి. రాజకీయాల్లో ఉండి కూడా, అధికారం కంటే ప్రజా హక్కులకే ఆయన ఎక్కువ విలువనిచ్చారు. వారి ఆశయాలు, వారు కన్న కలలు భవిష్యత్తులో నిజం కావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి," అని పేర్కొన్నారు."రాష్ట్రానికి, ముఖ్యంగా కాపు సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. వారి మరణం రాష్ట్ర రాజకీయాల్లో ఒక శూన్యాన్ని మిగిల్చింది. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను," అని తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఆర్థోపెడిక్ ప్రభుత్వ వైద్యుడిగా పేరూరు వాసి ఎంపిక.



రుద్రవరం.పల్లె వెలుగు రుద్రవరం మండలం పేరూరు గ్రామానికి చెందిన సన్నల బాలిరెడ్డి, సుభద్రమ్మ దంపతుల కుమారుడు డా. సన్నల వంశీకృష్ణారెడ్డి ప్రభుత్వ ఆర్థోపెడిక్ వైద్యుడిగా జార్ఖండ్ రాష్ట్రానికి ఎంపికయ్యారు. వంశీకృష్ణారెడ్డి కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసి, అనంతరం ఎంఎస్ ( ఎమ్మెస్) ఆర్థోపెడిక్స్‌లో ఉన్నత విద్యను అభ్యసించారు. తాజాగా జార్ఖండ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఆర్థోపెడిక్ వైద్యుడిగా ఎంపిక కావడంతో ఆయన అక్కడ ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు. తన కుమారుడు ఈ ఘనత సాధించడం పట్ల తల్లిదండ్రులు సన్నల బాలిరెడ్డి, సుభద్రమ్మ ఆనందం వ్యక్తం చేశారు. వంశీకృష్ణారెడ్డి కుటుంబంలో వైద్య వృత్తిలో కొనసాగుతున్న వారు మరికొందరు ఉండడం విశేషం. ఆయన అక్క డా. నందిని రెడ్డి, చెల్లి డా. అఖిల రెడ్డి కూడా వైద్యులుగా సేవలందిస్తున్నారు.

# వేరుశనగలో విత్తన శుద్ధి




రుద్రవరం. పల్లె వెలుగు : రైతు సాగు చేస్తున్న వేరుశనగ లో మండల వ్యవసాయ అధికారి సుమతి సోమవారం విత్తన శుద్ధి చేశారు. ఎన్ఎంఈఓఎస్ – ఓఎస్ పథకంలో భాగంగా వేరుశనగ పంట సాగుకు సంబంధించి రుద్రవరం మండలానికి రెండు యూనిట్లు వేరుశనగ విత్తనాలు మంజూరు అయినట్లు వ్యవసాయ అధికారి తెలిపారు. వేరుశెనగ కాయలు తీసుకున్న రుద్రవరం గ్రామానికి చెందిన మనోహర్ అనే రైతు పొలంలో ట్రైకోడెర్మా విరిడి కేజీ విత్తనానికి 10 గ్రాముల చొప్పున విత్తన శుద్ధి చేసి పొలంలో విత్తన వేయడం జరిగిందని వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు ఉన్నారు.

# మాజీ కౌన్సిలర్ లలితమ్మ
## అధ్యతన ఎస్ ఐ ఆర్ సమీక్షా సమావేశం.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలోని సచివాలయ కార్యాలయములో ఎ ఆర్ ఓ రాణి అతిథిగా హాజరైన ఎస్ ఐ ఆర్



పైన సమీక్షా సమావేశం మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ అధ్యతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ పోలింగ్ బూతుల వారిగా తొలగించిన ఓట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గత నెల రోజులుగా ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని అధికారులవల్ల, స్థానిక ప్రజలవలన ఎంత వత్తిడి ఉన్న తట్టుకుని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు దగ్గరగా ఓటరు లిస్టును తయారు చేసిన మా సచివాలయం అడ్మిన్ నాగబాబు వారి సహచరులు హరిప్రసాద్,అపర్ణ, శ్రీరాములు కు మరియు సూపర్ వైజర్ నిఖిల్ హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నానని మాజీ కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు.ఈ కార్యక్రమములో అమరావతి నగర్ టిడిపి ఇంచార్జీ మహమ్మద్, బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశురాం,రఫీక్ తో పాటుగా అంగన్వాడీ కార్యకర్తలు శ్యామల, శాంతి,మొదలైన వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి కోసం
## విద్యార్థుల అవస్థలు.. అధికారులు స్పందించాలి

● వాటర్ ఫిల్టర్లు లేవు.. ట్యాంకులు లేవు.. బోరింగ్ కూడా లేదు.. విద్యార్థుల దాహానికి ఎవరు బాధ్యులు..? ● సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి దుస్థితి ● చదువుకునే పిల్లలకు మంచినీరు కరువు.. విద్యాశాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలి ● పాఠశాలల్లో కనీస తాగునీటి సౌకర్యాలు లేక విద్యార్థుల ఇబ్బందులు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి। సూర్యాపేట జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస తాగునీటి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రజా న్యూస్ నెట్‌వర్క్ కథనం ప్రకారం అనేక పాఠశాలల్లో వాటర్ ఫిల్టర్లు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు లేకపోవడంతో విద్యార్థులు నేరుగా బోరింగ్ నీటినే తాగాల్సిన పరిస్థితి నెలకొంది. మరికొన్ని పాఠశాలల్లో బోరింగ్ సౌకర్యం కూడా లేక విద్యార్థులు దాహంతో ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందక విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అత్యవసరంగా వాటర్ ఫిల్టర్లు, నీటి ట్యాంకులు ఏర్పాటు చేసి పరిశుభ్రమైన తాగునీటిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు, తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com